# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

శనివారం 7 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 7, 2023

NAGARKURNOOL

పేజీలు : 12
PAGES


- కులం,మతం పేరిట యువతను రెచ్చగొట్టేందుకు కుట్రలు..
- ప్రభుత్వ ఆధ్వర్యంలోనే విద్య, ఉద్యోగావకాశాలు
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- పాలమూరుకు జేఎన్టీయూ కళాశాల మంజూరుపై ర్యాలీ

8



సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతగా బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

## మోదీ.. రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ?



వనపర్తిలో విద్యార్థులకు టిఫిన్ వడ్డిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



వనపర్తిలో అల్పాహారాన్ని భుజిస్తున్న విద్యార్థులు

- బడిలో అర్ధాకలితో ఉండకూడదని సర్కారు సరికొత్త నిర్ణయం
- 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'తో నవశకానికి నాంది
- ఉమ్మడి జిల్లాలో అట్టహాసంగా ప్రారంభం
- శ్రీకారం చుట్టిన మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు
- టిఫిన్ బాగుందంటూ చిన్నారుల కితాబు



మహబూబ్‌నగర్‌లో విద్యార్థినులతో కలిసి టిఫిన్ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# అల్పాహారం.. అద్భుతం

- విద్యార్థులు, తల్లిదండ్రుల హర్షం

సెంటర్ స్ప్రెడ్‌లో..



'సీఎం బ్రేక్‌ఫాస్ట్'తో పాఠశాలల్లో బీఆర్‌ఎస్ సర్కారు నవశకానికి నాంది పలికింది. బడిలో ఎవరూ అర్ధాకలితో ఉండకూడదనే సదుద్దేశంతో 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'కు శ్రీకారం చుట్టింది. శుక్రవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అల్పాహారం పథకాన్ని ప్రజాప్రతినిధులు అట్టహాసంగా ప్రారంభించారు. ఆయా నియోజకవర్గాల్లో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, విప్ గువ్వల బాలరాజు, ఎమ్మెల్యేలు అబ్రహం, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, జైపాల్‌యాదవ్, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై.. చిన్నారులకు అల్పాహారాన్ని వడ్డించి.. వారితో కలిసి భుజించారు. టిఫిన్ అద్భుతంగా ఉందంటూ విద్యార్థులు కితాబిచ్చారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో తమ పిల్లలకు టిఫిన్ కూడా ఏర్పాటు చేసినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఒక్కరి మనస్సు అర్థం చేసుకొని పథకాలను ప్రవేశపెడుతున్నారంటూ అభినందించారు.

*- నెట్‌వర్క్ (నమస్తే తెలంగాణ), అక్టోబర్ 6*

## బతుకమ్మ సంబురం

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు
- తీరొక్క రంగులతో అలరిస్తున్న చీరలు
- సర్కారు కానుకను చూసి మురిసిపోతున్న ఆడపడుచులు

లోపలి పేజీల్లో..

## కొంపముంచిన వివాహేతర సంబంధం

- ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య
- మూడు రోజుల్లో కేసును ఛేదించిన పోలీసులు

IV

## ఆదర్శం..

- సేంద్రియ వ్యవసాయంలో మహిళా రైతు మెళకువలు
- సుభాష్ పాలేకర్ స్ఫూర్తితో పట్నం వదిలి పల్లెకు పయనం..
- 2010 నుంచి సేంద్రియ ఎరువులతోనే సాగు
- గోమూత్రం, పేడ, వేప, వాయిల్ల ఆకుల కషాయాలతో జీవామృతం తయారీ
- రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న ఊర్మిళమ్మ

వివరాలు IVలో..



సేంద్రియ సేద్యంతో సాగుచేసిన మామిడి తోట